ప్రజాశక్తి

ఆదివారం 31 మార్చి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

పెనుగంచిప్రోలులో తీవ్ర ఉద్రిక్తత

- ఇద్దరు యువకుల వివాదం కత్తిపోట్లకు దారితీసింది
- ముగ్గురికి తీవ్ర గాయాలు

క్షతగాత్రుడు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు గ్రామంలో శనివారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గ్రామంలో ఇద్దరు యువకుల మధ్య జరిగిన వివాదం కత్తిపోట్లకు దారి తీసింది. ఈ దాడిలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి న్యాయం చేయాలని కోరుతూ క్షతగాత్రుల బంధువులు రోడ్డుపై బైఠాయించారు. వెంటనే స్పందించిన ఏసీపీ రవి కిరణ్ తన సిబ్బందితో సంఘటనా స్థలాన్ని చేరుకొని పరిస్థితిని అదుపులో తీసుకొచ్చారు. పెద్దఎత్తున పోలీసు బలగాలు పెనుగంచిప్రోలుకు చేరుకున్నాయి. ఉద్రిక్త పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న క్షతగాత్రుల కుటుంబ బంధువులు

క్షతగాత్రుడు

ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన

వార్త 6లో

ధాన్యం కళ్లాల్లో... రైతులు ఆందోళనల్లో...

- నేటి నుండి కొనుగోలు కేంద్రాల మూత
- గత ఏడాదికన్నా తగ్గిన సేకరణ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రకృతి సహకరించకపోవడంతో ఖరీఫ్ వరి నూర్పిళ్లలో తీవ్ర జాప్యం జరిగింది. దీంతో వేలాది ఎకరాల్లో ఎక్కడ వరి కుప్పలు అక్కడే ఉన్నాయి. రబీలో సాగైన అపరాల నూర్పిళ్ల తర్వాత వరి నూర్పిళ్లు వేగవంతమయ్యాయి. అయితే మార్చి నెలాఖరుతో ధాన్యం సేకరణ నిలిపివేస్తున్నట్లు జిల్లా అధికారులు ప్రకటనలు చేయడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. గత ఏడాది డిసెంబర్ నాలుగైదు తేదీల్లో మిచౌంగ్ తుపాను పంటలను ముంచెత్తింది. పొలాల్లో వర్షం నీరు తొలగిన తర్వాత రైతులు రబీ మినుము విత్తనాలు చల్లారు. దీంతో మినుము సాగు 20 రోజుల వరకు ఆలస్యమైంది. కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో రబీలో సాగైన మినుము తీత పూర్తయిన తర్వాతే వరి కుప్పుల నూర్పిడికి వీలవుతుంది. ఈనేపథ్యంలోనే 2023-24లో మొత్తం 3.54 లక్షల ఎకరాల్లో వరి సాగవ్వగా, ఇప్పటికీ మరో 50 వేల ఎకరాల్లోని వరి కుప్పలు నూర్చాల్సి ఉంది. ఇటీవల (మిగతా 6లో)

ప్రజాస్వామ్య ఔన్నత్యాన్ని కాపాడేది ఓటే : డిల్లీరావు

వార్త 6లో

రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : ఆదివారం సాయంత్రం 6.34
సహర్ : సోమవారం ఉదయం 4.48

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ వృత్తిలో 40 ఏళ్ళు అంకితభావంతో పనిచేసి.. ఎంతోమంది విద్యార్థుల ఉన్నతికి పాటుపడి.. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి.. జిల్లాస్థాయిలో ఉత్తమ టీచర్‌గా అవార్డులు అందుకుని... తను తన కుటుంబమే కాదు.. సమాజంలో అందరూ బాగుండాలని ఆకాంక్షించి.. యుటీఎఫ్ సంఘం అభివృద్ధికి నిర్విరామంగా కృషిచేసి.. అటు ప్రభుత్వ అధికారుల చేత, ఇటు పిల్లల తల్లిదండ్రులతో, గ్రామస్తుల నుండి మన్ననలు పొందిన.. కుటుంబ సభ్యుల ఉన్నతికి పాటుపడిన.. గన్నవరం చింతలపేట ఎంపీపీ స్కూల్లో H.M గా పనిచేస్తున్న ..'దాసరి నవభారతి' ఉద్యోగ విరమణ చేయుచున్న తరుణంలో శుభాకాంక్షలు తెలుపుతూ.. మీ భావి జీవితం ఆయురారోగ్యాలతో ఆనందమయంగా ఉండాలని కోరుతూ.

గౌరవ. దాసరి నవభారతి గారు
B.A., B.Ed.,
L.F.L.H.M. ఎంపిపి స్కూల్,
చింతలపేట, గన్నవరం

కుమారుడు - కోడలు
ప్రవీణ్ - శోభా హారిక
మనవడు : కౌశిక్

కుమార్తె - అల్లుడు
ప్రణీత - హనుప్ కుమార్
మనమలు : రుచిత్, రుషిల్

తమ్ముడు-మరదలు
భూపేష్ గుప్తా - శ్రీదేవి

చెల్లెళ్లు - మరుదులు
స్వర్ణలత - శ్రీనివాసరావు
వాణి - నాంచారయ్య

మరియు మేనల్లుళ్ళు, మేనకోడళ్ళు

UTF

ఉపాధ్యాయ సమస్యలపై జరిగిన ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించిన, యుటీఎఫ్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేసిన, ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన.. యువ టీచర్లకు ఆదర్శంగా నిలిచిన... గన్నవరం చింతలపేట ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ... నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న దాసరి నవభారతి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.. ఉద్యోగ విరమణ తర్వాత కూడా సంఘం అభివృద్ధిలో ముందుండి పని చేయాలని ఆకాంక్షిస్తూ...

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

బొడ్డు నాగేశ్వరరావు
మాజీ MLC

కర్రా వరప్రసాద్, UTF మాజీ జిల్లాకార్యదర్శి, రిటైర్డ్ హెడ్ మాస్టర్, గన్నవరం,
మరీదు వరప్రసాద్, UTF జిల్లా కోశాధికారి, గన్నవరం,
పి.ప్రసాదరావు, UTF రాష్ట్ర కౌన్సిలర్, తరిగొప్పుల
గుర్రం రాజాబాబు, UTF మండల కార్యదర్శి, గన్నవరం,
జి.వి రవిబాబు, UTF మండల అధ్యక్షులు, గన్నవరం,
డి.కృష్ణవేణి, హిందీ ఉపాధ్యాయురాలు, ZPBHS,గన్నవరం,
జి.గోవిందరాజులు, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు, ZPHS సూరంపల్లి,
ఎస్.కోటయ్య, సోషల్ ఉపాధ్యాయుడు, ZPHS తేలప్రోలు
సిహెచ్ రత్నకుమారి, తెలుగు ఉపాధ్యాయురాలు, గన్నవరం బాలికల పాఠశాల,
టి. రవి ప్రకాష్, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు, ZPHS వెల్దిపాడు
డి.కుమార్, తెలుగుఉపాధ్యాయుడు, ZPHS దావాజీ గూడెం
ఎం.వి.చలపతిరావు, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ZPHS గొల్లనపల్లి
ఎల్.శివ శంకర్‌రావు, సోషల్ ఉపాధ్యాయుడు, ZPHS పెనమలూరు
వి.జె.జె.కుమార్, గణిత ఉపాధ్యాయుడు, MPUPS గూడవల్లి
పి.బాలసౌరయ్య, హెచ్ఎం, MPPS వీరపనేని గూడెం,
డి.శ్రీనివాసరావు, హెచ్ఎం, MPPS చిక్కవరం,
కె.నాగరాజు, హెచ్ఎం, MPPS బుద్ధవరం
టి. శ్రీనివాసరావు, హెచ్ఎం, MPPS కొండపావులూరు,
డి.బాలసుబ్బమ్మ, హెచ్ఎం, MPPS మెట్లపల్లి,
ఎన్.సుజాశ్రీ, హెచ్ఎం, MPPS బల్లిపర్రు
జి.జేమ్స్, హెచ్ఎం, MPPS చిన అవుటపల్లి,
జె. కుమారి, హెచ్ఎం, MPPS దావాజీగూడెం,
డి. శివప్రసాద్, UTF కోశాధికారి, గన్నవరం,
డి.ఎన్.ఎస్.కుమారి, MPPS చింతలపేట, గన్నవరం,
కె.వి.పద్మావతి, MPPS చింతలపేట, గన్నవరం,
పి.రమణ దేవి, MPPS చింతలపేట, గన్నవరం,

గౌరవ. దాసరి నవభారతి గారు
B.A., B.Ed.,
L.F.L.H.M. ఎంపిపి స్కూల్,
చింతలపేట, గన్నవరం

మామిడి తోటల పరిశీలన

ప్రజాశక్తి - గంపలగూడెం : ఈ ఏడాది వాతావర ణంలో ఏర్పడిన రహస్య మార్పుల వల్ల మామిడి తోటల్లో పూత పిందె దశలో తామర సంఘాల నాయ కులతో కలిసి మామిడి తోటలను పరిశీలించారు. శనివారం మండలంలోని కనుమూరు, అనుములక తదితర గ్రామాల్లో పర్యటించి, పరిశీలించారు. ఈ సందర్భంగా వచ్చిన దిగుబడి నాణ్యంగా ఉండి, అధిక ధరను పొందేలా అవసరమైన రక్షణ చర్యలు రైతులకు తెలిపారు. ఇటీవల ఎన్టీఆర్ జిల్లా మామిడి తోటల రైతు సంఘం అధ్యక్షుడు చెరుకు వీరారెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని పరిష్కరించకుని మామిడి తోటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మద్దిరెడ్డి వెంకట్ రెడ్డి ఇతర రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై వివరించాలి : సర్నాల

ప్రజాశక్తి - మైలవరం : ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల గురించి ప్రతి గడపకు వెళ్లి తెలియజేయాలన్న అవసరం ఉందని మైలవరం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. జి.కొండూరు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వైసిపి నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని తెలియజేయాలని మరల వైసిపిని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మీ తిరుపతమ్మ, జడ్పిటిసి మంద జక్రి, మాజీ జెడ్పిటిసి కాజా బ్రహ్మయ్య, దేశం సుధాకర్ రెడ్డిస్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సరణాల తిరుపతిరావు

సమిష్టిగా కృషి చేయాలి

ప్రజాశక్తి - గంపలగూడెం: జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ఈ రాష్ట్రానికి అత్యంత కీలకమని తిరువూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని కనుమూరు గ్రామంలో ఆ గ్రామ నాయకుల సహకారంతో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, మాట్లాడుతూ ప్రతి నాయకుడు, కార్యకర్త సిపాయిల్లా పనిచేసి, పార్టీని ముందుకు తీసుకు పోవాలని కోరారు. ఎంపి అభ్యర్థిగా కేసినేని శ్రీనివాస్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించి, మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని స్వామిదాస్ కాంక్షించారు.

బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - ఏ కొండూరు : మండలంలోని చీమలపాడు హరిజనవాడకు చెందిన బొబ్బలపాటి రామస్వామి (బాబూరావు) కుటుంబ సభ్యులకు ప్రవాస భారతీయులు బొప్పన మహినాథ్ చౌదరి శనివారం తిరువూరు నియోజకవర్గ జనసేన బిజెపి బలపరిచిన టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు చేతుల మీదగా రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. రామస్వామి ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న ప్రవాస భారతీయుడు మహినాథ్ చౌదరి శనివారం సాయంత్రం చీమలపాడు వచ్చి మృతుని స్వగృహానికి స్వయంగా వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని మృతుని కుమారులకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట జనసేన తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, గ్రామ టిడిపి అధ్యక్షుడు బెజవాడ శంకర్, తిరువూరు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పరసా పుల్లారావు ఉన్నారు.

ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి - నందిగామ: అనాసాగరంలో నూతనంగా పునఃనిర్మించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ – ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం నిర్వహించారు. నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అన్నదానం నిర్వహించారు.

అనుమతుల్లేని లేఅవుట్లపై చర్యలు

మైలవరంలో పర్మిషన్ లేఔట్ ధ్వంసం చేస్తున్న సిఆర్‌డిఏ అధికారులు

ప్రజాశక్తి - మైలవరం : ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా లేఅవుట్లు వేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఏపి సిఆర్‌డిఏ జాయింట్ అసిస్టెంట్ డైరెక్టర్ సి హెచ్.వెంకటేశ్వరరెడ్డి హెచ్చరించారు. మండలంలోని పలుచోట్ల అనధికార లే అవుట్లను శనివారం పరిశీలించి పొక్లెయిన్ సహాయంతో లేవుట్‌లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం మండలంలో అనధికారిక లేఅవుట్లు ఎక్కువగా వేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయన్నారు. స్పెషల్ డ్రైవ్ చేసి అనధికార లేఅవుట్లను గుర్తించామని కొంతమందికి నోటీసులు ఇచ్చామని అన్నారు. వ్యవసాయ భూములను ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్లాట్లుగా విడగొట్టి అమ్ముతున్నారని తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని అన్నారు. పర్మిషన్లు లేకుండా అమ్మిన వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని అనధికార లేఔట్లను ప్రజలు కొనవద్దని సూచించారు. కరెంట్ పర్మిషన్ రాదని, రిజిస్టర్ కార్యాలయాలు కూడా సమాచారం తెలియజేస్తున్నామని అన్నారు. ప్రజలందరూ గమనించాలని సమాచారం కోసం సిఆర్‌డిఏ అధికారులను సంప్రదించాలని కోరారు.

వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి : శ్రీరాం

ప్రజాశక్తి - నందిగామ : వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని జగ్గయ్యపేట మాజీ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. నందిగామ మండలం, కొణతమాత్మకూరు గ్రామంలో శనివారం టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో కలిసి జగ్గయ్యపేట మాజీ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్తా తతయ్య ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఏజెండ్ల కోటయ్య స్వామి, భక్తాంజనేయ స్వామి దేవాలయం, శిరిడి సాయిబాబా దేవాలయం, శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మన్నే కళావతి, టిడిపి నాయకులు మేడా పద్మావతి, తోట నాగమల్లేశ్వరరావు (బుజ్జి), ఉప్పు కొండూరు గురు ప్రసాద్, జవ్వాజి భాస్కరరావు, బత్తిన రవి, చెరుకూరు హైమారావు, పల్లెపోగు ప్రభుదాస్, కేశగాని వెంకటేశ్వర్లు (వెంకన్న), మన్నేపల్లి వినయ్, గింజుపల్లి శ్రీనివాసరావు, చింతోటి సాంబశివరావు, మల్లిడి ప్రసాద్, నేలవెల్లి సిద్ధార్థ, కొంకపాక వెంకట నరసయ్య, జిల్లెళ్ల రాధాకృష్ణ, దుండిగాల మనోజ, కొంగర శ్రీనివాసరావు, షేక్ రంజాన్, షేక్ జాన్ మియా, కిలారు సతీష్, తాళ్లూరు చిన్న నరసింహారావు, గండేపల్లి కోటేశ్వరావు, బంకా ఆదం, తదితర కొణతమాత్మకూరు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన రైతుల శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం ఆఖరి, చివరి రోజు శనివారం సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రాఘవేందర్ రసాయనిక వ్యవసాయం నుంచి సేంద్రియ వ్యవసాయం వైపు మారుతున్న రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వెంకట రామన్నగూడెం, ఎస్.ఆర్ ఉద్యానవన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ పి.ఎస్.శివ ప్రసాద్ హాజరైన రైతులకు ఉద్యానవన పంటలపై రైతులకు వివరించారు. సేంద్రియ ఆదర్శ రైతు అయినా వి వీరభద్రరావు అనిగండ్లపాడు గ్రామం నుంచి విచ్చేసి రైతుల మధ్య ముఖా ముఖి నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కృష్ణంరాజు కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మెల్లగా మారుతున్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అందించిన రైతులు ఆర్థిక స్థితిగతులను పెంపొందించేందుకు కృషి చేస్తామని ఆరు రోజుల కార్యక్రమంలో ఉన్న రైతులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో 18 రైతులు, కృషి విజ్ఞాన కేంద్రంలోని శాస్త్రవేత్తలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న రైతులు

అభివృద్ధికి సహకరించండి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ 8వ వార్డులో శనివారం వైసిపి శ్రేణులతో కలిసి.. ప్రతి గడపకు తిరు గుతూ, ఎన్నికల ప్రచా రంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో ఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం – డివిఆర్ కాలనీలలో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2,250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గడపగడపకూ కార్యక్రమంలో ఎంఎల్ఎ జగన్మోహన్‌రావు

సారథులుగా పనిచేయాలి

ప్రజాశక్తి - నంది గామ : నందిగామ కాకాని నగర్‌లో శనివారం ఎన్‌డిఏ కూటమి సమన్వ య కమిటీ సమా వేశం శని వారం నిర్వహిం చారు. మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, జనసేన పార్టీ సమన్వయ కర్త తంబళ్లపల్లి రమాదేవి, బిజెపి నాయకులు సీతారామయ్య పాల్గొన్నారు. మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఎన్డీయే కూటమిలో మూడు పార్టీల వారు బూత్ స్థాయి వరకు వెళ్లి ప్రతి విషయం ప్రజానీకానికి చేరవేసే సారథులుగా పని చేయాలన్నారు. ఏప్రిల్ ఒకటి ఉదయం 9 గంటలకు కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సౌమ్య

పార్టీలు మారనని చెప్పగలరా ?

వసంతను ప్రశ్నించిన సర్నాల, అప్పిడి

ప్రజాశక్తి - మైలవరం : ఊసరవెల్లిలా పదేపదే పార్టీలు మారుతూ అభివృద్ధి జరగలేదని సిఎం జగన్, ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న వసంత కృష్ణ ప్రసాద్ 2024 తర్వాత టిడిపి నుండి మరో పార్టీలోకే మారనని చెప్పే ధైర్యం ఉందా అని వైసిపి మైలవరం నియోజకవర్గ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, నియోజకవర్గ పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. నాడు నేడు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు, హెల్త్ కేంద్రాల ద్వారా ఇంటింటికి వైద్య సేవలు ఉచితంగా మందులు పంపిణీ , జరుగుతుంటే దీన్ని చూస్తే అభివృద్ధి అనిపించడం లేదా అని మండిపడ్డారు. ఐదేళ్లు ఎమ్మెల్యే పదవి కోసమే ఉన్నారా అనేది సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు ప్రకటన విడుదల చేశారు.

కొలికపూడి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి విస్సన్నపేట : తాతకుంట్ల పంచాయతీలో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి, జనసేన, టిడిపిలు బలపరిచిన తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్‌రావు సూపర్ సిక్స్ పథకాలతో పంచాయతీలోని వాడవాడల్లో ప్రచార రథంపై తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులోని బాపూజీ పెన్షనర్స్ హోమ్‌లో శనివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో తిరువూరు మండల శాఖ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బల్లివర విజయప్రసాదరావు, అసోసియేట్ అధ్యక్షులుగా యు.వి.శేషారావు, ప్రధానకార్యదర్శిగా ఖమ్రుద్దీన్, ప్రతిపాటి మార్కు, కోశాధికారిగా అయినాల వెంకటేశ్వరరావు ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు లవకుమార్, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య ఎన్నికల పరిశీలకులుగా హాజరై నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.

దేవాలయ భూములకు బహిరంగ వేలం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామంలో సంగమేశ్వర స్వామి దేవాలయం, శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయాలకు సంబంధించిన 98.92 భూములకు ఏప్రిల్ 6 తేదీ శనివారం దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్ తెలిపారు. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి చెందిన దాములూరు గ్రామంలోని 7.26 సెంట్ల భూమికి ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకుటెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈవో భూపాల్ తెలిపారు. శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏప్రిల్ 6 ఆర్ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు సంగమేశ్వర స్వామి ఆలయానికి చెందిన దాములూరు గ్రామ శివారులోని 64.73 సెంట్లు, తొర్ర గుడిపాడు గ్రామ శివారులోని 25.23 సెంట్లు, వీరులపాడు మండలం పల్లంపల్లి గ్రామ శివారులోని 1.70 సెంట్ల భూములకు జరిగే టెండర్ కం బహిరంగ వేలం పాట ఆసక్తి గల రైతులు పాల్గొనవచ్చునని ఆలయ ఇఒ వాసిరెడ్డి భూపాల్ తెలిపారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
ఆదివారం 31 మార్చి 2024

ఎన్నికల్లో మద్యాన్ని నియంత్రించాలి

మద్యం నియంత్రణపై సూచనలిస్తున్న రిటర్నింగ్ అధికారి సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మద్యాన్ని నియంత్రించడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ సాధ్యమవుతుందని అవనిగడ్డ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుబ్రహ్మణ్యం సూచించారు. శనివారం నియోజకవర్గంలోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పోలీసు అధికారులు, మండల తాసిల్దార్లు, ఎంపీడీవోలతో మండల పరిషత్ కార్యాల యంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహిం చిన ఆర్వో మాటా ్లడుతూ గ్రామాలలో బెల్ట్ షాపులను నియంత్రించాలని, మద్యం సరఫరా జరగకుండా చర్యలు తీసుకోవా లన్నారు. ఇందుకోసం సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయో గించుకొని సమాచారం ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎక్సైజ్ శాఖ జిల్లా సూపర్డెంట్ ఏ ఆవులయ్య మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మద్యం రవాణాను పూర్తిగా అడ్డుకుంటామని, మద్యం గొలుసు దుకాణాలను నిలిపివేస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో బందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని గుడివాడ మద్యం డిపో పరిధిలో 107 ప్రభుత్వ దుకాణాలు ఉండగా జిల్లాలో 123 దుకాణాలు ఉన్నాయన్నారు. జిల్లాలో అక్రమ మద్యం అమ్మకాలను ఎక్కువ ధరలకు జీసాలను అమ్ముతున్న 15 మంది సేల్స్ మాన్లపై చర్యలు తీసుకున్నామన్నారు. నియోజకవర్గంలో కప్తాన్పాలెం, కోడూరు, ఐలూరు జిల్లాలో కైకలూరులలో మద్యం అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు వాలంటీర్లను గుర్తించి విధుల నుండి తొలగించడం జరిగిందన్నారు. అక్రమ మద్యం రవాణా గొలుసు దుకాణాల నిర్వహణపై సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ సీఐ త్రినాథ్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ వీ టీవీ వి సత్యనారాయణ, గుడివాడ ఎమ్ ఎల్ డిపో సిఐ దుర్గారావు కోడూరు తాసిల్దార్ డి శ్రీనివాసరావు, ఘంటసాల తాసిల్దార్, ఆరు మండలాలకు చెందిన ఎంపీడీవోలు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కొడాలి నాని

కొడాలి నాని ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణంలో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. 8,9 వవార్డులో ఎమ్మెల్యే నాని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, దుక్కిపాటి శశిభూషణ్, ఎం.వి నారాయణరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని మల్లాయిచిట్టూరు గ్రామంలోని మామిడితోటలో నూతనంగా నిర్మించిన కోదండ సీతారామ మందిరములో గణపతి, కష్ణ పరమాత్ముని, సీతారామ లక్ష్మణ, ఆంజనేయ స్వామి వార్ల నూతన విగ్రహముల ప్రతిష్టా మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఏర్పేడు వ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతులు పరిపూర్ణానంద గిరి స్వాముల వారిచే ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం శాంతి కళ్యాణం నిర్వహించగా, పలువురు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసంగానందగిరి స్వామి, నిత్యముక్త ప్రభు ఇస్కాన్ తిరుపతి వారిచే శ్రీరామ కటాక్షం ప్రసంగం చేశారు. పాపవినాశనం గ్రామ వాస్తవ్యులు చావలి దుర్గా మల్లిఖార్జున దీక్షలు వారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

ఈవీఎంల గోడౌన్ తనిఖీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఎన్నికలు సమర్ధ వంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు.కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదాము కలెక్టర్ శనివారం తనిఖీ చేశారు. ఈవీఎంలు భద్రపరచిన గోదాము వద్ద ఏర్పాటుచేసిన సెక్యూరిటీ, గోదాముకు వేయబడిన తాళాలు, వాటి సీళ్లు కలెక్టర్ పరిశీలించారు. గోదాముల వద్ద సీసీ కెమెరాలు పనిచేస్తున్నది లేనిది ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎన్నికల సంఘం నిబంధనల మేరకు తనిఖీల్లో భాగంగా ఈరోజు ఈవీఎం గోదాము తనిఖీ చేశామన్నారు. గోదాము వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించామన్నారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గోదాములో ఈవీఎంలు చాలా జాగ్రత్తగా భద్రపరి చామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు వివిధ నియోజక వర్గాలకు తగిన భద్రతతో పంపడం జరుగుతుందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ముడా విసి కె. వెంకటరమణ, కలెక్టరేట్ సమన్వయ విభాగం సూపర్నెంట్ దుర్గా కిషోర్, డిటి శ్యామ్ కలెక్టర్ వెంట ఉన్నారు.

తుపాను నష్టపరిహారం ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలో మిచౌంగ్ తుఫాన్ నష్టపరిహారం వెంటనే జమ చేయాలని కష్ణా జిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు కోరారు. బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి డివిజన్ సహయ వ్యవసాయ సంచాలకులకు వినతిపత్రం అందించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను నష్టపరిహారానికి ముఖ్యమంత్రి బటన్ నొక్కి దాదాపు 25 రోజులు అయినప్పటికీ ఇప్పటికీ ఆ సొమ్ము రైతులు ఖాతాలో జమకాలేదన్నారు. వెంటనే ఆ నగదును జమ అయ్యేటట్లు చూడాలని కోరారు. అలాగే ధాన్యం కొనుగోలును ఏప్రిల్ నెలాఖరి వరకు పొడిగించాలని కోరారు. సుజ్ఞానం జనార్దన్రావు, లంకదాసుల అజయ్ గోష్, జి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఉయ్యూరులో పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. కాటూరులో రోడ్డులో వాహనాలు నిలిపి పట్టణ సీఐ హబీబ్ బాషా, ఎస్సై గణేశ్కుమార్ సిబ్బందితో కలసి తనిఖీలు చేపట్టారు. జాతీయ రహదారి పైన పలుచోట్ల, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. కార్లు, వ్యాన్లు, ద్విచక్రవాహనాలు సైతం ఆపి తనిఖీలు చేయడంతో ప్రజలు బెం బేలెత్తి పోతున్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** దేశవ్యాప్తంగా త్వరలో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికలను దష్టిలో పెట్టుకుని మండల పరిధిలోని పెదపారుపూడి-ఈదులమద్దాల గ్రామాల మధ్య పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహించారు. స్థానిక ఎస్సై జి. రాజు ఆధ్వర్యంలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** టూ టౌన్ పరిధిలో పోలీసులు శనివారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. త్వరలో రానున్న ఎన్నికల నేపథ్యంలో ఆకస్మిక తనిఖీలు పోలీస్ శాఖ చేపట్టారు. అనధికార వస్తువులు, నగదు పట్టుబడితే వాటికి సరైన ఆధారాలు చూపించాలని లేనియెడల వారిపై కేసు నమోదు చేస్తామని టూ టౌన్ సిఐ ఎం.నాగదుర్గారావు తెలిపారు.

ఉయ్యూరులో...

పెదపారుపూడిలో...

బాలిక కిడ్నాప్ కేసులో యువకుడి అరెస్ట్

ప్రజాశక్తి-కోడూరు : బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన యువకుడిపై కోడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. కోడూరు ఎస్సై పి.శిరీష తెలిపిన వివరాల ప్రకారం కోడూరు పంచాయతీ పరిధిలోని ఓ బాలికను కోడూరు మండలం మందపాకల గ్రామానికి చెందిన కారంకి పోతురాజు అనే యువకుడు కిడ్నాప్ చేశారని ఈనెల 25 న బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేశామన్నారు. పోతురాజును హైదరాబాదులో గుర్తించి కోడూరు పోలీస్ స్టేషన్కు 26న తీసుకువచ్చినట్లు తెలిపారు. సదరు యువకుడు తనపై అత్యాచారం చేశాడని బాలిక తెలిపిన వివరాల మేరకు ఎస్సీ ఎస్టీ ఫోక్సో రేప్ కేసులు నమోదు చేసి యువకుడ్ని అవనిగడ్డ సబ్ జైలుకు పంపించినట్లు ఎస్సై తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం మారెడుమాక గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఆరేపల్లి ఝాన్సీ అనే మహిళ వద్ద నుంచి 8 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. కంకిపాడు మండలంలో బెల్ట్ షాపు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** అక్రమంగా మద్యం తరలిస్తున్న అయినపూరుకు చెందిన చాటగడ్డ రవిని అరెస్టు చేశామని పమిడిముక్కల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో పేకాట, కోడిపందేలు, మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ధ్యాన మందిరం దగ్ధం

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని పాపవి నాశనంలో ఉన్న శివ సిద్ధికుండలిని యోగా శ్రమంలో శనివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్ని ప్రమా దంలో ధ్యాన మందిరం పూర్తిగా దగ్ధమైంది. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని నిర్వాహకులు తెలిపారు. అగ్ని మాపక శాఖ వారు సకాలంలో వచ్చి మంటలు పూర్తిగా అర్పివేశారు.

పోలీసు బలగాల కవాతు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గుడివాడ డిఎస్పి పి.శ్రీకాంత్ ఆదేశాల మేరకు కేంద్ర పోలీస్ బలగాలచే శనివారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన సెంటర్లో గుడివాడ రూరల్ సీఐ కె. ఏసుబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రజలు ఎటువంటి బెదిరింపులకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మండలంలో అన్ని గ్రామాల్లో కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బందితో కవాబు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన భవనంలోకి పోస్టాఫీసు

ప్రజాశక్తి, భవానీ పురం : విజయవాడ సీనియర్ సూపర్నెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ ఎం. నరసింహ స్వామి చేతుల మీదగా శనివారం భవానిపురం లోని హెచ్‌బి కాలనీ లోని నూతన భవనంలోనికి గొల్లపూడి పోస్ట్ ఆఫీస్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపర్నెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ రవి కిషోర్ మరియు పీఆర్ ఐ పి అంబటి శ్రీనివాస రెడ్డి, గొల్లపూడి ఎస్ పి ఎం బి. వంశీకష్ణ , పోస్టల్ అసిస్టెంట్ ఎస్ కె సైదా తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి సందర్శకులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి వేసవి కాలం సందర్భంగా శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి యాత్రికుల సౌకర్యార్థం యాత్రికులకు ప్రతిరోజూ మజ్జిగ పంపిణీలో భాగంగా శనివారం అమ్మవారి ఆలయానికి వచ్చిన రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె.సత్యనారాయణ భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. కమిషనర్‌తో పాటు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామారావు, ఈఈ లింగం రమ, సిబ్బంది ఉన్నారు. ఆలయంలో మజ్జిగఏర్పాట్లపై యాత్రికులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఇఒ.రామారావు తెలిపారు.

హుండీల ఆదాయం : రూ.1.07 కోట్లు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి భక్తులచే సమర్పింపబడిన హుండీ కానుకలు ద్వారా రూ.1,07,31,211ల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటి కలెక్టర్ కె రమేష్ నాయుడు తెలిపారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా ఆలయంలోని హుండీలు లెక్కింపు కార్యక్రమం శనివారం ఆలయ ప్రాంగణంలో చేపట్టారు. ఈ హుండీలు లెక్కింపులో అన్నదాన హుండీ ద్వారా 5,95,845, సాధారణ హుండీ ద్వారా రూ.1,01,35,366లు మొత్తం వెరసి రూ.1,07,31,211లు, అమెరికా 9 డాలర్స్, ఆస్ట్రేలియా 50 డాలర్స్, సింగపూర్ 10 డాలర్స్, అలాగే 000.135.000 మిల్లి గ్రాముల మిశ్రమ బంగారం, 001.350.000 మిల్లి గ్రాముల మిశ్రమ వెండి వచ్చినట్లు పేర్కొన్నారు. ఉత్సవాలతో కలుపుకుని 60 రోజుల వ్యవధిలో అమ్మవారికి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరిందన్నారు.

సైబర్ సెక్యురిటీలో శిక్షణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ వన్‌టౌన్‌లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)లోని సిఎస్సి ఎల్‌ఒటి విభాగ ఆధ్వర్యంలో సుప్రజా టెక్నాలజీస్ వారిచే సైబర్ సెక్యూ రిటీపై హ్యాకథాన్ అనే కార్యక్రమం శని వారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా విద్యా ర్థుల నూతన ఆవిష్కర ణలు సమాజానికి మేలు చేస్తాయని సుప్రజా టెక్నాలజీస్ ఎండీ చలువాది సంతోష్ అన్నారు. రెండు వారాల పాటు విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు కంపెనీ వారు ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పించనున్నారు. సైబర్ సెక్యూరిటీపై నిపుణ్యం ఉన్నా ఇంజినీరింగ్ ఫ్రెషర్స్‌కు 5 - 7, లక్షల ప్యాకేజీ ఇవ్వనున్నామని కంపెనీ ఎమ్‌డి అన్నారు. కళాశాల సెక్రటరీ పి.లక్ష్మణ స్వామి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు.

'జగన్ హయాంలోనే కాపులకు లబ్ధి'

ప్రజాశక్తి - భవానీపురం : జగన్ హయాంలోనే కాపులకు భారీగా లబ్ధి చేకూరిందని వైసిపి రాష్ట్ర నాయకులు, కాపు సామాజిక వర్గ ప్రముఖులు ఆకుల శ్రీనివాస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత చంద్రబాబు ప్రభుత్వం కాపులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా కాపులకు వైసీపీ-31ఎమ్మెల్యే సీట్లు ఇస్తే, టిడిపి కూటమి-23 సీట్లు మాత్రమే ఇచ్చిందనీ (టీడీపీ-14 జనసేన-9) తెలిపారు. అలాగే వైసీపీ-5 ఎంపి సీట్లు ఇస్తే, టీడీపీ కూటమి-3 ఎంపీ సీట్లు మాత్రమే ఇచ్చిందన్నారు. కాపులకు జగన్ చేసిన మంచి గత అరవై ఏళ్ళల్లో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు.

ఉత్సాహంగా రన్ ఫర్ జీసస్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రీస్తు సందేశం ప్రపంచ శాంతి సందేశం కావాలని విజయవాడ కేథలిక్ డయోసిస్ మోస్ట్ రెవరెంట్ బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, కృష్ణా, గోదావరి డయోసిస్ సిఎస్ఐ మోస్ట్ రెవరెంట్ బిషప్ జార్జి కొర్నేలియస్ అన్నారు. ఏపీ ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చెస్, నగర క్రైస్తవ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సాహంగా ' రన్ ఫర్ జీసస్' (యేసు కొరకు పరుగు) ర్యాలీ భారీ ఎత్తున శనివారం ఉదయం జరిగింది. బెంజిసర్కిల్ నిర్మలా కాన్వెంట్ వద్ద గల సెయింట్ పాల్స్ కథెడ్రల్ చర్చి ప్రాంగణంలో ఉదయం జరిగిన సభలో క్రీస్తును స్వాగతిస్తూ గురువులు కాగడాలు వెలిగించి ఆనందోత్సాహల మధ్య రన్ ఫర్ జీసస్ పరుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్ జోసెఫ్ రాజారావు మాట్లాడుతూ మానవునికి సిలువ శక్తినిస్తుందన్నారు. సిలువ మరణాన్ని జయిస్తుందన్నారు. సిఎస్ఐ బిషప్ టి.జార్జి కొర్నేలియస్ నగరంలో ఒకే వేదికపైకి వచ్చి ప్రపంచ శాంతి కోసం 14 సంవత్సరాల నుండి యేసు కోసం పరుగు రన్ ఫర్ జీసస్ నిర్వహించడం క్రైస్తవుల ఐక్యతను తెలియచేస్తుందన్నారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిగ్నోర్, ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ 40 రోజుల పాటు కొనసాగిన యేసుక్రీస్తు తపస్సు కాలంలో క్రైస్తవులు ఉపవాస ప్రార్థనలు అనంతరం క్రైస్తవ సంఘాలన్నీ రన్ ఫర్ జీసస్ ర్యాలీలో పాల్గొని క్రీస్తును స్వాగతించడం, శాంతి సందేశానికి గుర్తుగా నిలుస్తుందన్నారు. సెయింట్ పాల్ కథెడ్రల్ చర్చి నుండి ప్రారంభమైన రన్ ఫర్ జీసస్ ర్యాలీ పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్డు మీదుగా మథర్ థెరిస్సా సర్కిల్, శిఖామణి సెంటర్, మీదుగా స్టేట్ గెస్ట్ హౌస్ వద్ద గల సెయింట్ పాల్స్ బసిలికా సిఎస్ఐ చర్చి వరకు సాగింది.

ఎన్నికల బూత్‌లలో ఏర్పాట్లు పూర్తి

మాట్లాడుతున్న ఎన్నికల అసిస్టెంట్ ఆఫీసర్ శంకర్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా మైలవరం నియోజకవర్గంలోని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలకు బూత్‌లలో ఏర్పాట్లు పూర్తయ్యాయని కొండపల్లి మున్సిపల్ కమిషనర్, ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఎమ్మిగనూరు శంకర్ నాయక్ తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 53 పోలింగ్ స్టేషన్లు, 1 ఆగ్జిలరీ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలి పారు. పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు అవసరమైన అన్ని సౌక ర్యాలు, సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వికలాంగులు, వృద్ధులు ఓటు వేసేందుకు వీలుగా ర్యాంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీక్రెట్ ఆఫ్ ఓటింగ్ ప్రాసె సింగ్‌ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఏర్పాట్లు పూర్త యినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్లో తమ ఓటును విని యోగించుకోలేని వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేకంగా హోం ఓటింగ్ సౌకర్యం కల్పించినట్లుగా తెలిపారు. వృద్ధులలో 85 సంవత్సరాలపైగా వయసు ఉన్న వారు హోం ఓటింగ్ సౌక ర్యాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 51, 256 వాటర్‌లో ఉండగా ఇందులో పురుషులు 24,542 మంది స్త్రీలు 26, 709 మంది, ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 5 మంది, వికలాంగులు 110 మంది ఓటర్లు ఉండగా, వారిలో పురుషులు 54, స్త్రీలు 56, మంది ఉన్నారు. 80 సంవత్సరాల నుంచి 89 వరకు వయసు కలిగిన వద్ధులు 417 మంది ఓటర్లు ఉండగా వారి లో పురుషులు 178 మంది స్త్రీలు 239 మంది ఉన్నారు. 90 నుంచి 99 వయసు కలిగిన ఓటర్లు 53 మంది ఉండగా వారి లో పురుషులు 28 మంది స్త్రీలు 25 మంది ఉన్నారు. 109 సంవత్సరాలు వయసున్న ఒక వృద్ధుడు ఉన్నట్లు తెలిపారు.

మహిళల్లో నిద్రాణమైన శక్తిని మేల్కొల్పాలి : జడ్జి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మహిళల రక్షణకు ఎన్ని చట్టాలు చేసినా ఉపయోగం లేదని, వారిలో నిద్రాణమైన శక్తిని మేల్కొలపాలని విజయనగరం జిల్లా ప్రథమ అదనపు జిల్లా న్యాయమూర్తి గూడూరి రజని అన్నారు. శనివారం సాయంత్రం లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ అంజలి, దుర్గా తేజ, గీతాంజలి, లిఎక్స్ రేలి సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త నిర్వహణలో వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో మహిళా దినోత్సవం, లిభారత మహిళా శిరోమణి అవార్డుల ప్రదానం జరిగినది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గూడూరి రజని ప్రసంగం కొనసాగిస్తూ విశ్వవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులను గమనించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు మరొక ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ మహిళలను చులకన భావంతో చూస్తూ వారి అభ్యున్నతిని నిరోధించకూడదని అన్నారు. పి.విజయబాబు, లయన్స్ క్లబ్ దుర్గా తేజ అధ్యక్షురాలు దుంపల లక్ష్మీకుమారి, రాష్ట్ర మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రతిఘటించి స్త్రీకి రక్షణ కల్పించాలని అన్నారు. లయన్స్ క్లబ్ దుర్గాతేజ అధ్యక్షులు డాక్టర్ యక్కటి సుధాకర్ బాబు సభాధ్యక్షులుగా, లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు కొల్లూరి అంజలి, మాట్లాడారు. సభలో డి.వి.ఎస్. రామలింగరాజు, డాక్టర్ మేజర్ చింతా శ్రీనివాసరావు, సేవారత్న ముంజంపల్లి శివకుమార్ గౌరవ అతిథులుగా ప్రసంగించారు. ప్రత్యేక సినీ అతిథి, హాస్యనటుడు కాదంబరి కిరణ్ తన సినీ అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా 'భారత మహిళా శిరోమణి అవార్డు'తో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ డి దేవికారాణి శిల్పి ఉడయార్ (తాడేపల్లిగూడెం), తొలి తెలుగు దివ్వెలి పిల్లి లక్ష్మీ తులసి, తదితరులను సత్కరించారు.

వ్యాపారులకు అండగా ఉంటా : ఆసిఫ్

వ్యాపారులను కలిసిన ఆసిఫ్

ప్రజాశక్తి, వన్ టౌన్ : ప్రతి వ్యాపారికీ వైసిపి ప్రభుత్వం అండగా ఉంటుందని వైసిపి పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ చెప్పారు. ఆయన శనివారం ప్రముఖ వ్యాపార కూడలి వన్‌టౌన్ ఎంకే బేగ్ మున్సిపల్ కాంప్లెక్స్ ఓల్డ్ పైప్ అండ్ టూల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని కలిసి 37వ డివిజన్ పరిధిలోని వద్ద స్థానిక కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓల్డ్ పైప్ అండ్ టూల్స్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి. షేక్ జిలాని, ట్రెజరర్. ఏకాంబరేశ్వరరావు. సహాయ కార్యదర్శి షేక్ కరిముల్లా. కార్యవర్గ సభ్యులు దొండ కుమార్. ఎండి ఇంతియాజ్. బి.రమణమూర్తి. షేక్ బాజీ తదితర కమిటీ వారు తదితరులతో ప్రత్యేకంగా సమావేశమై వ్యాపారుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతత్వంలోని వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. నిరంతరం అందరికీ అందుబాటులో ఉండే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైన్ కార్పోరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, కార్పొరేటర్లు వై చలపతిరావు , స్థానిక డివిజన్ అధ్యక్షుడు గ్రంధి బుజ్జి, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో పల్లె నిద్ర

ప్రజాశక్తి- వీరులపాడు : మండల పరిధిలోని జుజ్జూరు గ్రామంలో 2024 సార్వత్రిక ఎన్నికల పల్లెనిద్ర కార్యక్రమంలో ఏసిపి రవికిరణ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎటువంటి ప్రలోభాలకు గురికా వద్దని, గొడవల్లో పాల్గొని యువకులు తమ జీవితాలు పాడు చేసుకోవద్దు అని తెలిపారు. అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర రావు ఎస్ఐ మహాలక్ష్మణుడు పాల్గొన్నారు.

లస్సీ పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉచిత లస్సీ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సర్దార్ సామినేని విశ్వానాథం జ్ఞాపకార్థం అభిమానులు బస్టాండు సెంటరులోని ఆయన విగ్రహం వద్ద శనివారం ఉచిత లస్సీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ కేంద్రాన్ని ప్రారంభించి బాటసారులకు స్వయంగా లస్సీని అందజేశారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు వరకు ఉచితంగా లస్సీని అందించనున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ 2024-25 సంవత్సరానికి గానూ శనివారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ అభ్యర్థి అన్నెపాగ సుందరరావుకు 54, జూనేబోయిన శ్రీనివాసరావుకు 12, ఓట్లు వచ్చాయి. ట్రెజరర్ అభ్యర్థి మెట్టెల ఆంజనేయులు కు 43 రాగా, వరప్రసాద్‌కు 25 ఓట్లు వచ్చాయి. విజేతలు గా నిలిచిన ప్రెసిడెంట్ అభ్యర్థి సుందరరావును, ట్రెజరర్‌గా ఎన్నిక అయిన మెట్టెల ఆంజనేయులు ను పలువురు సీనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఈ ఎలక్షన్ ఆఫీసర్ గా రాయపూడి శ్రీనివాసరావు, శోభ, లక్ష్మి నారాయణ ఎన్నికలు నిర్వహించారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని యువనాయకులు సామినేని ప్రసాద్ బాబు అన్నారు. పట్టణంలోని ధనంబోడ్ మఠం బజారుకు చెందిన కండేల కష్ణ, ఒంటిపెల్లి ప్రసాద్, డేరంగుల నరసింహారావు, గుండాల వంశీ, గుండాల సుజాత, నాగార్జున, గణేష్, శ్రీహరి, మణికంఠ, శేషగిరితో పాటు మరొక 10 కుటుంబాలు ప్రతిపక్ష టీడీపీని వీడి ఎస్ ఎస్ సురేష్, షేక్ బాషా, షేక్ ఆసిఫ్ ఆధ్వర్యంలో యువ నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు సమక్షంలో వైసీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్, మల్లెంపూడి శివ, మారిశెట్టి కోటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు. మండలంలోని అన్నవరం గ్రామానికి చెందిన 9 కుటుంబాలు ప్రతిపక్ష టిడిపిని వీడి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారిని పేరు పేరునా పలకరించి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

దుర్గమ్మకు బంగారు హారం అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీ లాద్రి దుర్గమ్మకు భర్కత్‌పుర, హైదరాబాద్‌కి చెందిన చెరువు ఆంజనేయ శాస్త్రి 25 గ్రాములు బరువు గల బంగారు పూసలు, పగ డాల దండను శనివారం ఆలయ అధికారులను కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. దాత కుటుంబానికి ఆశీర్వచనం, ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రం అందజేశారు.

టిడ్కో గృహాల రుణాలను మాఫీ చేయకపోతే పోరాటం ఉధృతం

మాట్లాడుతున్న టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ సభ్యులు

గుడివాడ: టిడ్కో గృహాల రూ. 650 కోట్లు రుణమాఫీ చేస్తామని రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించాలని, లేకపోతే పోరాటం ఉధృతం చేస్తామని టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో శనివారం టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బసవ అరుణ మాట్లాడుతూ 2018 ఎన్నికల సభలో నెహ్రూచౌక్ లో జరిగిన బహిరంగ సభలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము అధికారం లోకి వస్తే టిడ్కో లబ్దిదారులందరికి 3 లక్షలు అసలు, అప్పు మాఫీ చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు మాటమార్చి లబ్ధిదారులు డబ్బులు చెల్లించాలని చెప్పడం మోసం చేయడమేనని విమర్శించారు. ఇప్పటికైన వెంటనే స్పందించి టిడ్కో రుణమాఫీని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే టిడిపి కూడా తమ మ్యానిఫెస్టోలో పెట్టాలని కోరారు. అధ్యక్షురాలు ఆర్. సంగమ్మ మాట్లాడుతూ రుణమాఫీ చేసే వరకూ పోరాటం ఆపబోమన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపధ్యక్షురాలు మద్దెల దుర్గ, కమిటీ సభ్యులు పాలేపు దుర్గ, ఆదినారాయణ, టి.అప్పల నాయుడు, కె.సురేష్, మాధవి, షైక్ గౌస్ పీరా, అరెపల్లి జానకి, రూపా, హైమవతి, ఎండి.నూరున్నిసా, బి.మేరమ్మ, పావని, వెలమల సరళ, ఎమ్.నాగేశ్వరరావు, షైక్ సలీమున్నిసా, ఆర్.శివరాం ప్రసాద్, పార్వతి, లక్ష్మీహరి పాల్గొన్నారు.

ఘనంగా ప్రతిష్టా మహోత్సవం

ప్రజాశక్తి-చల్లపల్లి : మూడవ శతాబ్దంలో ఇక్ష్వాకుల పరిపాలన కాలం నాటి ప్రాచీన బౌద్ధ శిలా శాసనం 19వ శతాబ్దంలో పోతురాజు శిలగా మలచబడి నేడు నూతన శోభ సంతరించుకోవటం గర్వకారణం అని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శనివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో పునర్ నిర్మించిన శ్రీ గంగానమ్మ తల్లి, పోతురాజు స్వామి వారి విగ్రహాల పునఃప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే రమేష్ బాబు ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రతిష్టా మహోత్సవంలో భాగస్వాములయ్యారు. ఆలయ కమిటీ పెద్దలు నాదెళ్ల శివరామకష్ణ, పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్ ప్లస్ అధ్యాపకురాలు ఓలేటి ఉమా సరస్వతి ఈ శాసన సహిత ప్రాచీన శిలా విగ్రహం ప్రాచీన వైభవం ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని ప్రతిష్టామూర్తులను దర్శించుకున్నారు.

టెన్నిస్‌బాల్, క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పోటీలు ప్రారంభిస్తున్న ఎస్ఐ బాబు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం చిన్న అవుటపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గోగులముడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నియోజకవర్గ స్థాయి టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉంగుటూరు మండల పరిధి ఆత్కూర్ ఎస్సై పైడిబాబు, వైసీపీ నాయకులు దుర్గారావులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఎస్ఐ పైడిబాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత అన్ని అన్ని రంగాల్లో ముందుకు నడవాలని అన్నారు. యువత దుర అలవాటులకు దూరంగా ఉండి ఇలాంటి క్రీడల వైపు దష్టి సారించడం ద్వారా శారీరకంగాను దఢత్వం పొందుతారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇలాంటి క్రీడలు ప్రోత్సహిస్తున్నటువంటి గ్రామ పెద్దలకు యువత ఎంతో రుణపడి ఉంటుందని అన్నారు. సర్పంచ్ యువతను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు ఎనలేని కషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గారావు, వార్డ్ మెంబర్లు కోటేశ్వరావు, బీవీ రత్నం, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు

కెవిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకారం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పిఎంశ్రీ కేంద్రీయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి క్లాస్-1లో, ఖాళీగా ఉన్న 2వ తరగతి ఆపై తరగతుల్లో చేరేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అన్మహ్మద్ అసీఫ్ హుస్సేన్ తెలిపారు. 1వ తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 1 ఉదయం 10 గంటల నుండి ఏప్రిల్ 15 సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని తెలిపారు. అడ్మిషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు https: kvsonlinea dmission. kvs.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే క్లాస్-1లో ప్రవేశానికి కనీస వయస్సు 6 సంవత్సరాలు అని, 31.03.2024 నాటికి ఎంత ఉండాలి అనేది వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. కె వి ఎస్ అడ్మిషన్ గైడ్‌లైన్స్ 2024-25 ప్రకారం సీట్ల రిజర్వేషన్ ఉంటుందన్నారు. క్లాస్ 2 మరియు అంతకంటే ఎక్కువ తరగతులలో కొత్తగా అడ్మిషన్ల కోసం రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 01 ఉదయం 8 నుండి ఏప్రిల్ 10 సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉంటుంద న్నారు. ఆయా తరగతులలో ఖాళీలు ఉంటే, ఆఫ్‌లైన్ మోడ్‌లో మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సక్రమంగా నింపిన ఫారమ్‌ను సంబంధిత కేవీలోని ప్రిన్సిపాల్ కార్యాలయంలో సమర్పించాలన్నారు .



అగ్ని ప్రమాద బాధితులను ఆర్ధిక సాయం

కాలిపోయిన ఇంటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని వేములపల్లి ఎస్సీ కాలనీలో నివాసముంటున్న మునిపల్లి ఏడుకొండలు ఒంటి నిట్టాడి ఇల్లు గురువారం జరిగిన ప్రమాదంలో పూర్తిగా కాలిపోవడంతో సర్వం కోల్పోయి కట్టు బట్టలతో నిరాశ్రయు లయ్యారు. ఈ విషయం తెలుసుకున్న అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శనివారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా పార్టీ తరపున 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే రమేష్ బాబు, జడ్పిటిసి సభ్యులు తుమ్మల మురళీకష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్ లతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

గుడివాడలో...

ఘనంగా 'రన్ ఫర్ జీసస్'

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణ దైవ సేవకుల ఆధ్వర్యంలో శనివారం స్థానిక లింగవరంరోడ్ లోని రివైవల్ పెంతుకోస్తు ప్రార్ధన మందిరం వద్ద నుండి పామర్రురోడ్డులోని ఆర్‌సియం చర్చి-2 వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.శ్యాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిషప్. అప్పికట్ల జాషువా, రెవ.డాక్టర్. సజ్జా బర్నబాస్, డాక్టర్. జి.అబ్రహాంశేఖర్, సాల్వేషన్ ఆర్మీ డీనరీ చైర్మన్, ఎబినేజర్, ఆర్.సి.యం ఫాదర్స్, గుజ్జుల మైఖేల్, ఫాదర్. లూయిస్‌రాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తోట్లవల్లూరు మండల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. యాకమూరు గ్రామం నుంచి తోట్లవల్లూరు గ్రామం వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాదిగా క్రైస్తవులు పాల్గొన్నారు. మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ వల్లూరు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు వల్లూరు సలోమన్, కార్యదర్శి ఈడుపుగంటి సాల్మన్ రాజు మండలంలోని పలు చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో...

దళితులపై చంద్రబాబు వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-కోడూరు : అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిపై దళితులపై బహిరంగ సభలో అసభ్యకరంగా వ్యాఖ్యలు చేసిన చంద్రబాబుకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని కష్ణాజిల్లా ఎస్ఎస్ఎల్ కన్వీనర్ గుర్రం బసవయ్య అన్నారు. కోడూరులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం జరిగిన పాత్రికేయులు సమావేశంలో గుర్రం బసవయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దళితులంటే చిన్న చూపని, సింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి లారీ డ్రైవర్ అంట అని వ్యంగ్యంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. త్వరలో చంద్రబాబుకు దళితులు గుణపాఠం చెప్తారాని అన్నారు. కోడూరు మండల ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న ప్రసాద్, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీనివాసమూర్తి కృషి అభినందనీయం : ఎంఇఓ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విద్యార్థుల భవిష్యత్తుకు మంచిబాట వేయటంలో ప్రధానోపాధ్యాయులు ప్రభల శ్రీనివాసమూర్తి కృషి అభినందనీయమని ఎంఈఓ-1 జి జగన్ మోహనరావు అన్నారు. మండలంలోని పెంజెం ద్ర జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యా యులు ప్రభల శ్రీనివాసమూర్తి పదవీ విరమణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ 1 జగన్మోహన్‌రావు మాట్లాడుతూ శ్రీనివాసమూర్తి ప్రధానోపాధ్యా యులుగా ప్రత్యేక శ్రద్ధ చూపడంవల్ల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగలూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పార్వతి, మాధవ్, ఉపాధ్యాయులు నాగబాబు, రాజేష్, రాజు, యుటిఎఫ్ మండల నాయకులు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

స్పెల్ బి పోటీల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు మెడల్స్ బహూకరించిన అనిల్

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక విద్యానగర్లోని నారాయణ స్కూల్లో శనివారం కృష్ణా జిల్లాస్థాయి స్పెల్ బి పోటీలు నిర్వహించారు. సబ్ జూనియర్, సీనియర్ బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. నారాయణ స్కూలుకు చెందిన వర్షద్, రిషి, అఖిల,పవన్, మన్విత, వలి ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచారు. పాఠశాల ఏజీఎం అనిల్, ఆర్ ఐ సత్తిరెడ్డి, ప్రిన్సిపాల్ భాష, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి తదితరులు గెలుపొందిన యువకులకు సర్టిఫికెట్లు మెడల్స్ బహూకరించారు. పిల్లల్లో దాగివున్న సజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు అనిల్ తెలిపారు.

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలకు మద్దతుగా పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తదితరులు

మంచినీటి ఎద్దడి నివారణలో నిర్లక్ష్యం తగదు

●సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

●ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడ 62వ డివిజన్ పాయకాపురంలో మంచినీటి ఎద్దడిని నివారించాలని డిమాండ్ చేస్తూ శనివారం పలువురు మహిళలు ఖాళీ బిందెలతో ఆందోళనకు దిగారు. గత రెండు నెలల నుండి మంచినీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొంటున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావుతోపాటు పలువురు నేతలు మద్దతు తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. కొద్ది నెలల నుండి నీరందక నరకయాతన పడుతున్నామని సిపిఎం నేతలకు మహిళలు తమగోడు వెళ్లబోసుకున్నారు. ఈసందర్భంగా బాబూరావు మాట్లాడుతూ మంచినీరు కూడా ఇవ్వటం చేతగాని ప్రభుత్వాలను గద్దె దించాలని పిలుపునిచ్చారు. పన్నులు వసూలు చేయడంలో ఉన్న అత్యుత్సాహం, నీటి సరఫరాలో లేదన్నారు. నీటి సరఫరాపై నగరపాలక సంస్థ మొద్దు నిద్ర వీడాలని డిమాండ్ చేశారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని కోరారు. నీటి కాలుష్యంతో ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలల నుండి నగరంలో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొందన్నారు. సమస్య తీవ్రతను గుర్తించడంలేదన్నారు. కృష్ణా నదిలో నీటిమట్టం తగ్గుతున్నా ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయడంలేదని విమర్శించారు. వేసవి ముంచుకొస్తున్నా తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించలేదన్నారు. జనవరి నుండే నీటి సమస్య తీవ్రంగా ఉన్నా ప్రజాప్రతినిధులు స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, నగరపాలక సంస్థ నిర్లక్ష్యమే నీటి ఎద్దడికి కారణమన్నారు. ఓవైపు నగరపాలక సంస్థకు మంచినీటి ఛార్జీలు చెల్లిస్తూ, మరోవైపు మంచినీటిని కొనుక్కోవాల్సిన పరిస్థితి రావడం దారుణమన్నారు. ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా ప్రభుత్వం, నగరపాలక సంస్థ అధికార యంత్రాంగం స్పందించడం లేదన్నారు. కృష్ణా నది తీరాన ఉన్న విజయవాడలో ఇంత నీటి కొరత ఏనాడు లేదన్నారు. నీటి ఎద్దడికి, ప్రజల కష్టాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం స్పందించే సిపిఎంకు ఓటు వేయాలని కోరారు. మంచినీటి సరఫరాపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిపిఎం ఆందోళన కొనసాగిస్తుందన్నారు. ఈ ఆందోళనలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నాయకులు కె.దుర్గారావు, ఝాన్సీ, కమల, జములమ్మ, నాగేశ్వరరావు, రామాంజనేయులు, దుర్గావలి, చిన్ని, సాంబిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య ఔన్నత్యాన్ని కాపాడేది ఓటే

●ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.డిల్లీరావు

●ఓటుపై అవగాహనకు నగరంలో 2 కె రన్

జెండా ఊపి 2 కె రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

కళారూపాల ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ : ఓటు అంటే ఏదో రాజకీయ పార్టీలకు సంబంధించిందనే భావన నుంచి బయటపడి.. ప్రజాస్వామ్య వ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడే గొప్ప వజ్రాయుధమని గుర్తించి ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు వేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ప్రాంగణం వద్ద శనివారం సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్‌ను కలెక్టర్ ఎస్.డిల్లీరావు...జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఓటు వేయడం రాజకీయ పార్టీలకు సంబంధించిందనే భావనతో కొందరు అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోకుండా నిర్లిప్తతతో వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడి.. దేశ భవిష్యత్తును నిర్దేశించేది ఓటు హక్కు అని ప్రజలు గుర్తించాల్సిన అవసరముందన్నారు. కళాశాలలతోపాటు విద్యా సంస్థల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే వివిధ నియోజకవర్గాల పరిధిలోనూ వినూత్నంగా ఓటరు జాగతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓట్లు, పోలింగ్ స్టేషన్ వివరాలు వంటివి తెలుసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. గత ఎన్నికల్లో విజయవాడ అర్బన్ పరిధిలో సగటును 66 శాతం ఓటింగ్ నమోదైందని, దీన్ని 85 శాతానికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో కషిచేస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో నిర్లిప్తతను తొలగించి ఓటింగ్ శాతాన్ని పెంచడంలో విస్తత ప్రజా భాగస్వామ్యం అవసరమన్నారు. ప్రలోభాలు లేని వాతావరణంలో ఎథికల్ ఓటింగ్ ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతమవుతందని పేర్కొన్నారు. ఏప్రిల్ 15 వరకు కొత్తగా ఓటు నమోదుకు వీలుకల్పించే ఫారం-6లను స్వీకరించి, పరిష్కరించనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా మాట్లాడుతూ ఓటు చాలా అమూల్యమైనదని, ఎంతో మంది త్యాగాలు, ఎన్నో విప్లవాలు, పోరాటాల ఫలితంగా అత్యున్నత ప్రజాస్వామ్యం మనకు లభించిందన్నారు. దీన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కషిచేయాల్సిన అవసరముందన్నారు. ప్రజాస్వామ్యం, ఓటు హక్కు... ఇవన్నీ విశిష్ట అంశాలని పేర్కొన్నారు. జెసి పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యతని పేర్కొన్నారు. స్వీప్ కార్యక్రమాల ద్వారా గత ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నామని జెసి తెలిపారు.

మంచినీటి అవసరాల కోసం 6న పులిచింతల నుండి నీరు విడుదల

●కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

●నీరు మళ్లించకుండా పహారా బృందాల ఏర్పాటుకు ఆదేశం

వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. కాల్వలకు నీటి విడుదల, వేసవిలో తాగునీటి సరఫరా అంశాలను కలెక్టర్ సమీక్షించారు. ఈసమావేశంలో కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ఏప్రిల్ 6న పులిచింతల నుండి తాగునీటి కోసం నీరు విడుదల చేస్తున్నారని తెలిపారు. జిల్లాకు ఆ నీరు చేరేటప్పటికి మూడు నాలుగు రోజులు పట్టే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ముఖ్యంగా మచిలీపట్నం, బంటుమిల్లి, కత్తివెన్ను, నాగాయలంక, కోడూరు వంటి శివారు ప్రాంతాలకు కాల్వల ద్వారా నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శివారు ప్రాంత గ్రామాల్లో తాగునీటి చెరువులు నింపేందుకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. కాల్వలకు విడుదలయ్యే నీటిని ఇతర అవసరాలకు మళ్లించకుండా కాల్వలపై రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ శాఖల సిబ్బందితో పహారా బందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈసమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ టి.జె.హెచ్.ప్రసాద్ బాబు, డిపిఒ నాగేశ్వర నాయక్, డ్రైనేజీ ఇఇ ఆర్.విజయలక్ష్మి, ఇరిగేషన్ డిఇ మురళి పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రి పంపిణీకి స్టేడియంలో ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు... విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఆర్‌వో స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి శనివారం ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియాన్ని పరిశీలించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్లను పరిశీలించారు. సాధారణ ఎన్నికల దష్ట్యా డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, ఈవీఎం కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అవసరానికి అనుగుణంగా టేబుళ్ల ఏర్పాటు చేయాలని సూచించారు. సిబ్బందికి తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు చేయాలని, ఇందుకు ఇన్‌ఛార్జ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగ యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ జూపల్లి శ్రీనివాసరావు గారు వణుకూరులో భవిష్య డెవలపర్స్ వారు RS No 26/1,2A,403/1(P),2,3,4,5,6,7A లలో వేసిన "భవిష్య లేక్ రిడ్జ్" (LP NO 28/2018/VJA) వెంచర్ నందు ప్లాట్ నెంబర్ 73 కొనుగోలు చేయుచున్నారు. కావున పైన తెలిపిన వెంచర్ లో ప్లాట్ నెంబర్ 73 కు సంబంధించి ఎవరికైనను ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనకాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు, తదితర అభ్యంతరములు వున్నా, ఈ రోజు నుండి 15 రోజుల లోపు నాకు కే. మురళి కిషోర్ (అడ్వకేట్) (ఫోన్ : 7013925273) కు జూపల్లి శ్రీనివాసరావు గారికి (ఫోన్ :7989441938) కు లేదా కింది తెలిపిన అడ్రస్ కు రిజిస్టర్ పోస్ట్ ద్వారా తెలుపగలరు. ఈ రోజు నుండి 15 రోజుల తరువాత పైన తెలిపిన వెంచర్ లో ప్లాట్ నెంబర్ 73 కు సంబంధించిన ఎటువంటి సమస్యలు, అభ్యంతరాలు వున్నా కానీ వాటికి నా క్లయింట్ కు ఎటువంటి సంబంధం ఉండదు, బాధ్యులు కారు. ఈ రోజు నుండి 15 రోజుల తరువాత నా క్లయింట్ జూపల్లి శ్రీనివాస రావు గారు పైన తెలిపిన వెంచర్ లో ప్లాట్ నెంబర్ 73 రిజిస్ట్రేషన్ చేసుకుంటారు.

ఇట్లు
కే.మురళి కిషోర్,
అడ్వకేట్,
ఫోన్ : 7013925273
GF-2. కృష్ణసాయి అపార్ట్మెంట్స్,
న్యూ పోస్టల్ కాలనీ, పటమట,
విజయవాడ- 520010

క్లయింట్ చిరునామా:
జూపల్లి శ్రీనివాస రావు (ఫోన్ : 7989441938)
75-11-2,లారీ స్టాండ్ ఎదురుగ,
భవానీపురం,విజయవాడ 520012

హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - విజయవాడ : మరణించిన, ఉద్యోగ విరమణ హోంగార్డుల కుటుంబాలకు ఇన్చార్జి డిప్యూటీ పోలీస్ కమిషనర్ (అడ్మిన్) కష్ణమూర్తి నాయుడు శనివారం ఆర్థిక సహాయం అందించారు. జి.గంగాధరరావు (హెచ్‌జి నెం 989) విజయవాడ నగర హోంగార్డు యూనిట్లో విధులు నిర్వహిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 24న అనారోగ్య కారణాలతో మరణించారు. అలాగే టి.కమల (హెచ్‌జి నెం 1037) నగర హోంగార్డు యూనిట్లో విధులు నిర్వహిస్తూ ఈనెల 20న ఉద్యోగ విరమణ చేశారు. వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నగదు చెక్కులను ఇన్చార్జి డిసిపి కృష్ణమూర్తి నాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు కమాన్‌డెంట్ జి.చంద్రబాబు, డిఎస్‌పి కె.వి.ఎస్.ఎన్.పరమేశ్వర రావు, హోంగార్డు ఆర్ఐ కె.సుధాకర రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కల్లాల్లో... ఆందోళనలో రైతులు...

(మొదటి పేజీ తరువాయి)

వరి కుప్ప నూర్పిళ్లు వేగవంతమయ్యాయి. నూర్చిన ధాన్యాన్ని ఆర్‌బికెల ద్వారా రైతులు ధాన్యం విక్రయిస్తున్నారు. ఈక్రమంలో ధాన్యం సేకరణ కేంద్రాల మూసివేత ప్రకటనతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత సీజన్లో రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికెలు) ద్వారా 6 లక్షల 6 వేల టన్నుల ధాన్యం సేకరణ జరిగింది. అయితే ఈ సీజన్లో 4 లక్షల 92 వేల 544 టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ జరిగింది. గత ఏడాదితో పోలిస్తే లక్షా 12 వేల 456 టన్నుల ధాన్యం సేకరణ తగ్గింది.

గడువు పొడిగిస్తేనే రైతులకు ఊరట

వేలాది ఎకరాల్లో నూర్చిన ధాన్యం ఇంకా కల్లాల్లోనే ఉంది. రవాణా సమస్యలు, తడిసిన ధాన్యం ధర నిర్ణయంలో తాత్సారం తదితర కారణాలతో కల్లాల్లో ధాన్యం మిల్లుకు రవాణా చేయడంలో జాప్యం జరుగుతోంది. మరోపక్క కుప్ప నూర్పిళ్లకు అవసరమైన ట్రాక్టర్లు అందుబాటులో ఉండటం లేదు. ఈక్రమంలో నూర్పిళ్లను పూర్తి చేసి ధాన్యం విక్రయించే వరకు గడువు పొడిగించాలని రైతులు కోరుతున్నారు. పలు రైతు, కౌలు రైతు సంఘాలు కూడా గడువు పొడిగింపునకు విజ్ఞప్తి చేశాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ నెలాఖరు వరకు ఆర్‌బికెల ద్వారా మిగిలిన ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం గడువు పొడిగిస్తుందో లేదో వేచి చూడాలి.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి : జనసేన

మాట్లాడుతున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని సింహాద్రి కాలనీ వాసులు తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నందున పంచాయతీ అధికారులు వెంటనే ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసి ప్రజల దప్పిక తీర్చాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు కోరారు. శనివారం సింహాద్రి కాలనీ మండలిపురం ప్రాంతాలను జనసేన పార్టీ కార్యకర్తలతో పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. అవనిగడ్డ నడిబొడ్డులో మంచినీటి కష్టాలు సిగ్గుచేటని, గత ఐదు రోజులుగా మంచినీటి సరఫరా లేకపోయినా పంచాయతీ వాళ్ళు స్పందించకపోవడం విచారకరమన్నారు. జలజీవన్ మిషన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న మంచినీటి కొరత లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ముందస్తు హెచ్చరికలు జారీ చేసినా అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. మరో కొత్త బోరు వేయాలని అప్పటివరకు ట్యాంకుల ద్వారా తాగునీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్, వార్డు సభ్యులు కమ్మిలి సాయి, భార్గవ, పార్టీ నాయకులు గుడివాక రామాంజనేయులు, తుంగల నరేష్, లక్ష్మణ్ రాజేష్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించిన పంచాయతీ అధికారులు

గత కొన్ని రోజులుగా అవనిగడ్డ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందిపడుతుండడంతో స్పందించిన గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, వార్డు సభ్యులు చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ ఉమా ఈ సమస్యపై ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు దష్టికి తీసుకువెళ్లగా ఆయన ఆదేశాలతో పంచాయతీ అధికారులు ఆ ప్రాంతంలో మూడో బోరు వేశారు.

బోరు ఏర్పాటు చేయడంతో నీళ్లు పట్టుకుంటున్న దృశ్యం

సింహాద్రి రమేష్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి మోపిదేవి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని అనవిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రిరమేష్ బాబు, తనయుడు వికాస్ పిలుపునిచ్చారు. శనివారం వారు మోపిదేవి మండలం, కాసానగరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్ని ఓటర్లును ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

ఉయ్యూరులో...

110 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : అపోలో ఫార్మసీ, సౌజన్య హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శనివారం ఉయ్యూరులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 110 మందికి వైద్యపరీక్షలు చేశారు. ఎముకలు, లివర్ ఫంక్షన్, షుగ ర్, రక్తపోటు, చర్మ వ్యాధులు తదితర పరీక్షలు చేసి సలహాలిచ్చారు. వి కష్ణప్రియ, ఎ సూర్యనారాయణరావు, అపోలో ఫార్మసీ సిబ్బంది పాల్గొని సేవలందించారు.

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలోని ముసునూరు కాంప్లెక్స్‌లో ద లార్డ్స్ ప్రేయర్ హౌస్ చర్చ్‌లో స్వర్ణ కప చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జీవన్ రాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శనివారం జరిగింది. పరిసర ప్రాంతాల నుండి దాదాపు 200 మంది నిరుపేద ప్రజలు వచ్చిఈ వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.ప్రియదర్శిని,స్త్రీల విభాగంలో నిపుణులు డాక్టర్ పి.సుదీప్తి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కారుణ్యలు వైద్య సేవలు అందించారు.

గన్నవరంలో...

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు : ఆర్‌డిఒ

ఇసుక రీచ్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో వాణి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇసుక లేదా బుసక అక్రమంగా రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని బందరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి వాణి అన్నారు. ఆమె శనివారం చల్లపల్లి మండలం నిమ్మగడ్డ రేవును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎడ్లబండిలతో రేవు నుండి ఇసుక, బుసకను తరలించడం సైతం శిక్షార్హమేనని అన్నారు. కష్ణాజిల్లా కలెక్టర్ మరియు డిఆర్వో ఆదేశానుసారం ఇసుక, బుసక, నల్లమట్టి అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆయా గ్రామాల స్థాయిలోను, మండల స్థాయిలోను ప్రత్యేక నిఘా టీంలను ఏర్పాటు చేశారన్నారు. ఆయా టీంలలోని వారు అప్రమత్తంగా వుంటూ అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. తాను డివిజన్లోని ప్రతి రేవు వద్దకు ఆకస్మిక పర్యటనలను నిర్వహిస్తానని అన్నారు. ఆర్‌డిఒ వెంట నడకుదురు విఆర్‌ఒ కిరణ్, ఇతర అధికారులు ఉన్నారు.

ప్రజాశక్తి ఘంటసాల : మండలంలోని ఆయా గ్రామాల్లో అనుమతి లేకుండా ఇసుక, బుసక, మట్టి రవాణా సాగించినట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, మచిలీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు ప్రతీ గ్రామంలోనూ గ్రామస్థాయిలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, పోలీసు, సర్వేయర్ తో కూడిన బందం మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపిడివోలతో కూడిన ప్రత్యేక బందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

'బాబు ష్యూరిటీ' కరపత్రాల పంపిణీ

కరపత్రాలు పంపిణీ చేస్తున్న కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నియోజక వర్గ అభివద్ధికి ప్రజలు టిడిపితో కలసి రావాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విజ్ఞప్తి చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా స్థానిక 31వ డివిజన్ శారద నగర్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సమస్యలను ఉమ్మడి ప్రభుత్వం రాగానే తక్షణమే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం వి బాబా ప్రసాద్, 31వ డివిజన్ తెదేపా జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో ప్రతి కోర్సుకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : విద్య అనేది కేవలం ఉపాధి అవకాశాలు కోసమే కాదు, జీవించడానికి కావలసిన విధంగా బాధ్యతగా సమాజంలో వుండటమే అని యూనివర్సిటీ న్యూస్ ఎడిటర్ డా శిష్టా రమాదేవి పాణి పేర్కొన్నారు. 'భారత దేశంలో ఉన్నత విద్య' అనే అంశం పై నిర్వహించిన అతిధి ఉపన్యాస కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ వ్యవస్థలో మనం ఎలాంటి ముఖ్య పాత్ర పోషిస్తున్నం అనే విషయంపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యా వ్యవస్థలో ప్రతి కోర్సుకు ప్రాధాన్యత వుంటుందని, కొత్త కోర్సులు అందుబాటులో కి వచ్చినంత మాత్రాన పాత కోర్సులకు నష్టం ఉండదన్నారు.డా మాధురి సమన్వయకర్త గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందరకృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, పలువురు ఆచార్యులు, సహా ఆచార్యులు, సహాయ ఆచార్యులు పాల్గొన్నారు. తొలుత డా శిష్టా రమాదేవిని రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు సత్కరించి జ్ఞాపిక ను అందచేశారు.

మాట్లాడుతున్న జనసేన నాయకులు

బాలశౌరికి అభినందనలు

ప్రజాశక్తి-కంకిపాడు : మచిలీపట్నం లోక్ సభ సెగ్మెంట్‌కు టీడీపీ బీజేపీ బలపర్చిన జనసేన పార్టీ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరిను ఎంపిక చేయడంపట్ల జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు కంకిపాడు నియోజకవర్గ సమన్వయకర్త ముప్పా రాజా అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా బాలశౌరికి అభినందనలు తెలుపుతూ బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మంతెన ఎంపీటీసీ బండి శీను, జనసేన పార్టీ నాయకులు గడ్డం నెహ్రూ, తన్నీరు శ్రీకాంత్, పచ్చిపాల కిషోర్, ముప్పా చంద్ర పాల్, పచ్చిపాల శేఖర్ పాల్గొన్నారు

మండల పరిషత్ పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-పెడన : మండలం పరిధిలోని జింజేరు గౌడ పాలెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలక్ష్మి అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయలు సరస్వతి పూజలు నిర్వహించారు. సర్పంచ్ వేముల సత్యనారాయణ, అంగన్వాడీ కార్యకర్త విటలేశ్వరి, మన ఊరు -మన అభివద్ధి కమిటీ ప్రతినిధి విఠల్ పాల్గున్ని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు చేసిన సాంసతిక కార్యక్రమాలు తిలకించిన అనంతరం ఉపాధ్యాయులకు సన్మానాలు నిర్వహించారు.

బొబ్బ గోవర్ధన్‌కు పలువురు మద్దతు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజక˘వర్గం జనసేన అభ్యర్థిగా పాత ఎడ్ల లంక గ్రామానికి చెందిన బొబ్బ గోవర్ధన్ కు అవకాశం ఇవ్వాలని ఆ గ్రామానికి చెందిన ఎస్సి, బీసీ సంఘాలవారు డిమాండ్ చేశారు. శనివారం గ్రామస్తులతో సమావేశమైన గోవర్ధన్ కు గ్రామస్తులు మద్దతు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి బిజెపి బిజెపి కూటమి అభ్యర్థిగా బొబ్బ గోవర్ధన్ ను అవనిగడ్డ అసెంబ్లీ బరిలో నిలిపేందుకు ప్రయత్నాలు చేస్తుండడంతో తన స్వగ్రామంలోని గ్రామస్తులంతా ఏకమై గోవర్ధనతో నడవాలని తీర్మానించుకున్నారు. కూటమి అభ్యర్థిగా బొబ్బాకే అవకాశం ఇవ్వాలని తామంతా ఏకతాటిపై నిలిచి ఆయనను గెలిపించి పంపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం, మాజీ సర్పంచ్ పీత వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు దోవ ఏసు, మునిపల్లి ముసలయ్య, నలుకుర్తి మనసబు,కొల్లు సత్యనారాయణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గోవా గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో కలిసి వారి మద్దతు కోరుతున్న బొబ్బ గోవర్ధన్

శామ్‌సంగ్ గెలాక్సీ ఎఐ టెక్నాలజీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అతి పెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్ గెలాక్సీ ఎఐ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సంస్థ ఏరియా మేనేజర్ ఎం.ఎం.ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా ఎం.జి.రోడ్డు షోరూమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. శామ్‌సంగ్ మొబైల్ గెలాక్సీ విభాగంలో ఎన్నో ఫోన్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అయితే గెలాక్సీ ఉపకరణాలపై ఎఐ ఫీచర్లను తీసుకువచ్చినట్లు తెలిపారు. గెలాక్సీ ఎస్23, సిరీస్, ఎస్ 23 ఎఫ్ఇ, జెడ్ ఫోల్డ్5, జెడ్ ఫ్లప్ 5, వంటి సిరీస్‌లో ఈ టెక్నాలజీని ఉపయోగించి మరింత సులభమైన సేవలను పొందేలా డిజైన్ చేసినట్లు తెలిపారు. శామ్‌సంగ్ మొబైల్ ఫోన్లకు సంబంధించి ఎప్పటిపుడు అధునాతంగా మార్పులు చేస్తూ కొత్త టెక్నాలజీని అందిస్తున్నామని తెలిపారు.

కన్నీరు పెట్టుకున్న పోతిన మహేశ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ వెస్ట్ సీటుని బీజేపీకి కేటాయించడంతో స్థానిక జనసేన నేత పోతిన మహేశ్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. 'కన్నీళ్లు పెట్టుకుని ఏం చేయను. పోరాడినా అవకాశం రాలేదు. ఇంక నా వల్ల కావట్లేదు. ఉదయం ఏసుప్రభుకి నా బాధ చెప్పుకున్నా. అంతకంటే ఏం చేయను. ఎంతని పోరాడను. ప్రతి రోజూ పరీక్ష అంటే ఎలా తట్టుకోగలను' అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా సుజనా చౌదరి పేరును ప్రకటించారు అని అన్నారు.

ఎసి రేంజ్‌ను ఆవిష్కరించిన పానాసోనిక్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ సాంకేతిక కంపెనీ అయిన పానాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ సంస్థ వేసవి సందర్భంగా సరికొత్తగా ఎసి రేంజ్‌ను ఆవిష్కరించినట్లు సంస్థ ఎయిర్ కండీషనర్స్ గ్రూప్ బిజినెస్ హెడ్ అభిషేక్ వర్మ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. రానున్న వేసవి సందర్భంగా కొత్త ఎయిర్ కండీషనర్లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. విస్తృత శ్రేణి గల 1.0, 1.5, 2.0 టన్నుల మోడల్స్‌లో మొత్తం 60 మోడల్స్‌ను కలిగి ఉన్నట్లు తెలిపారు. తాజా శ్రేణి ఎయిర్ కండిషనర్లు ఇపుడు అన్ని ప్రధాన రిటైల్ అవుట్‌లెట్లలోనూ, ఎక్స్‌క్లూజివ్ ఫానాసోనిక్ బ్రాండ్ స్టోర్లలోనూ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎయిర్ కండీషనర్లను అభివృద్ధి చేయడంలో 65 సంవత్సరాలకుపైగా నైపుణ్యంతో పానాసోనిక్ కొత్త శ్రేణి ఎసిలు టెక్ ఎనేబుల్‌గా ఉంటాయన్నారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - కంచికచర్ల : భర్త, అత్తమామల వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన కంచికచర్ల మండలం కొత్తపేట గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం కంచికచర్ల మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గొంది పూర్ణచంద్రరావు, నాగమల్లేశ్వరరావు కుమార్తె శ్రీలక్ష్మి (24)ని, పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామానికి చెందిన కసుకుర్తి సతీష్‌తో ఏడాది క్రితం వివాహం చేశారు. ఇరువురు సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ హైదరాబాదులో అద్దెఇంట్లో ఉంటున్నారు. శ్రీలక్ష్మి రెండుసార్లు గర్భం దాల్చటం, అబార్షన్ అవడంతో శ్రీ లక్ష్మి తన పుట్టింట్లో విశ్రాంతి తీసుకుంటుంది. ఈ క్రమంలోనే అత్తమామలు, భర్త పిల్లలు పుట్టరని, హైదరాబాద్ వస్తే చంపేస్తామని బెదిరించేవారు. భర్త పుట్టింటి నుంచి వచ్చేటప్పుడు రూ.5 లక్షలు తీసుకుని రావాలని బెదిరించాడు. దీంతో తల్లిదండ్రులు బయటికి వెళ్లిన సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతిచెందింది. బయట నుండి వచ్చిన తల్లిదండ్రులు హుటాహుటిన శ్రీలక్ష్మిని ఇబ్రహీంపట్నంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి తల్లి నాగమల్లేశ్వరి ఫిర్యాదు మేరకు కంచికచర్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ తరలించినట్లు తెలిపారు.

దాహం కేకలు...

వేసవి ఆరంభంలోనే ప్రజలకు తాగునీటి సమస్యలు అధికమయ్యాయి. బిందెడు నీరందక జనం ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర మంచినీటి ఎద్దడి ముంచుకొస్తోంది. సమ్మర్ స్టోరేజీల్లో నీరు అడుగంటడంతో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పుడే ఇలా ఉంటే మేలో పరిస్థితి ఏవిధంగా ఉంటుందోననే భయం ప్రజలను వెన్నాడుతోంది. కృష్ణానది ప్రాజెక్టుల్లో నీరు తగిన మోతాదులో లేకపోవడమే ప్రధాన కారణంగా ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులో నీరు అడుగంటింది. కృష్ణాడెల్టా స్థిరీకరణ కోసం నిర్మించిన పులిచింతల ప్రాజెక్టులో ప్రస్తుతం 4.80 టిఎంసిలు మాత్రమే నీరుందని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు నుండి విడుదల చేసే నీటినే కృష్ణాడెల్టా కాల్వలకు విడుదల చేయడం ద్వారా పరీవాహక ప్రాంతాల్లో తాగునీటి చెరువులను, సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌లను నింపుకోవాల్సి ఉంటుంది. అలా నింపుకున్నా వర్షాలు కురిసే వరకు పొదుపుగా వాడితేనే అరకొరగా అక్కరకు వస్తాయి.

ఇంతటి దుస్థితి ఎదురవుతుందని ఎప్పటి నుండో సంకేతాలున్నా ప్రభుత్వం, స్థానిక సంస్థల పాలకవర్గాలు, అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోలేదు. కష్ణా నదిలో నీటిమట్టం తగ్గుతున్నా, వేసవి ముంచుకొస్తున్నా ఇప్పటికీ సరైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించలేదు. బోర్లు ఏర్పాటు చేయడం, ఉన్నవాటికి మరమ్మతులు చేయడం, ప్రత్యామ్నాయ చర్యల ద్వారా రిజర్వాయర్లు నిండటం వంటివి తీసుకోవడంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో మంచినీటి సమస్య తీవ్రతరమైంది. కృష్ణాజిల్లాకు సంబంధించి చూస్తే...జిల్లాలో 266 సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకుగాను ఐదు ట్యాంకుల్లో నీరు నిండుకుంది. రెండు చెరువుల్లో సామర్ధ్యంలో 25 శాతం, 42 చెరువుల్లో 50 శాతంలోపు మాత్రమే నీరు నిల్వ ఉంది. దీంతో మచిలీపట్నం రెవెన్యూ డివిజన్లోని మచిలీపట్నం నగరంలో 1.80 లక్షల మంది, పెడన పట్టణంలో 35 వేల మందితోపాటు 110 గ్రామాల్లో గల మరో 1.50 లక్షల మంది తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. మచిలీపట్నం సమీపంలోని తరకటూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో 3,300 ఎంఎల్‌డి నీరు నిల్వ ఉండాల్సి ఉండగా, 1000కు ఎంఎల్‌డికి తగ్గిపోయింది. దీంతో మచిలీపట్నం నగరం, పెడన పట్టణంతోపాటు మరో 110 గ్రామాలకు రెండు మూడు రోజులకొకసారి మాత్రమే నీటిని సరఫరా చేస్తున్నారు. పెడన నియోజకవర్గంలోని 27 గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా మనిషికి 15 లీటర్ల చొప్పున నీటిని పంపిణీ చేస్తున్నారు. గన్నవరం మండలం మెట్ట ప్రాంతంలోని 14 గ్రామ పంచాయతీల్లో కూడా తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. నీరులేకపోవడంతో కోట్లు ఖర్చుచేసి నిర్మించిన తెంపల్లి, అల్లాపురం పైలెట్ ప్రాజెక్టులు నిరుపయోగంగా మారిపోయాయి. చెరువుల్లో నీరు లేకపోవడంతో భూగర్భ జలాలు కూడా అడుగంటుతున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా పరిస్థితిని చూస్తే.... కృష్ణానదిని ఆనుకుని ఉండే విజయవాడ నగరంలో సైతం ఎన్నడూలేనివిధంగా తాగునీటి సమస్య తలెత్తింది. నగరంలోని పాయకాపురంలో మహిళలు ఖాళీ బిందెలతో ఆందోళనకు దిగడమే సమస్య తీవ్రతకు అద్దంపడుతోంది. గత రెండు నెలల నుండి నగరంలో తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడింది.

వీక్షణం

తాగునీటి సరఫరాపై తగిన పర్యవేక్షణ లోపించడం, వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించకపోవడం, ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం వంటి అంశాలు పలు ప్రాంతాల్లో దాహం కేకలకు కారణంగా కనిపిస్తున్నాయి. ఆలస్యంగా మేల్కొన్న అధికారులు కొన్ని చోట్ల మంచినీటి సరఫరాకు రేషన్ పద్ధతిని అవలంభిస్తున్నారు. ఏప్రిల్ 6వ తేదీన పులిచింతల ప్రాజెక్టు నుండి నీటి విడుదలకు చర్యలు తీసుకున్నట్లు చెబుతున్నారు. పులిచింతలలోనూ సామర్థ్యం మేర నీరు నిల్వలేనందున అరకొరగా మాత్రమే నీరు విడుదలయ్యే అవకాశం ఉంది. తాగునీటి అవసరాల నిమిత్తం పులిచింతల నుండి ప్రకాశం బ్యారేజికి, అక్కడి నుండి కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆ నీరు కృష్ణాజిల్లాలో శివారు ప్రాంతాలకు చేరేసరికి మూడు నాలుగు రోజులు పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అరకొరగా కాల్వల ద్వారా వచ్చే నీరు శివారు ప్రాంతాలకు చేరేది సందేహంగానే ఉంది. ముఖ్యంగా మచిలీపట్నం, బంటుమిల్లి, కత్తివెన్ను, నాగాయలంక, కోడూరు వంటి శివారు ప్రాంత గ్రామాల్లో తాగునీటి చెరువులు నింపేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈనీటిని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నింపితేనే కొంతమేర తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. దీనికితోడు బోర్ల మరమ్మతులు, కొత్త బోర్ల ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలి. అందుకుగాను అత్యవసర ప్రాతిపదికన అధికార యంత్రాంగం నిధులను సమకూర్చుకోవాలి. మంచినీటి ఎద్దడి నివారణకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను యుద్ధప్రాతిపదికన సమకూర్చుకోవాల్సి ఉంది.

- ఎం.బి.నాథన్

ధరల భారాలు మోపిన ప్రభుత్వాలను ఓడించాలి

62, 63 డివిజన్లలో మార్పుకోసం పాదయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

పాదయాత్రలో ప్రజలతో మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : నిత్యావసర వస్తువులు, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచిన బిజెపి ప్రభుత్వాన్ని, మోడీకి మద్దతిస్తున్న టిడిపి, జనసేనలను ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. విజయవాడ సెంట్రల్ సిటీ 62 63 డివిజన్లో మార్పు కోసం సిపిఎం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. బాబూరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివద్ధి చేయకుండా ఉన్న వైసిపిని ఓడించాలని అపార్ట్‌మెంట్‌లలో సమస్యలను పరిష్కరించడం కోసం పోరాడుతున్న సిపిఎంను గెలిపించాలని కోరారు. పప్పు ఆయిల్ విపరీతంగా పెరిగిపోయాయని సామాన్యుడికి అందుబాటులో లేని ధరలు పెంచారని వాటిని అధిగమించాలంటే సిపిఎంను గెలిపించాలని అన్నారు. మనం వేసే ఓటు ద్వారా విజయవాడను మారుద్దాం అంటూ పిలుపునిచ్చారు. ప్రజలందరికీ అండగా ఉంటామన్నారు. చెత్త పన్ను వేశారని, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచారని అన్నారు. నగరంలో ఉన్న సమస్యలను పట్టించుకునే నాయకులు లేరని జి ప్లస్ త్రీ అపార్ట్‌మెంట్‌లలో నీటి సమస్య, డ్రెయినేజీ సమస్య ఏదైనా పోరాడి అండగా ఉండేది సిపిఎం మాత్రమే అన్నారు. గతంలో మూడుసార్లుగా కార్పొరేటర్ చేసిన టైంలో ఎంతో మందికి పట్టాలిచ్చేలా చేశామని తెలిపారు. సింగ్‌నగర్ బ్రిడ్జి సిపిఎం నాయకులు కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో నిర్మించారని, రెండో బ్రిడ్జి కోసం పోరాడుతున్నామని, నగరంలో ట్రాఫిక్‌ను అధికమించాలంటే రెండో బ్రిడ్జి అవసరమని అన్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కారమవ్వాలంటే సిపిఎం అభ్యర్థిని బలపరిచి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఒక్క నెలలోనే విజయవాడ అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. అనంతరం స్థానిక ప్రజలు అనేక సమస్యలను సిపిఎం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు సరిగ్గా రావటం లేదని ఉప్పునీరే వస్తుందని ప్లాట్లకు పట్టాలివ్వలేదని ఖాళీగా ఉన్న ప్లాట్‌లలో నిరుపేదలకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు అధ్యక్షులు కె.దుర్గారావు, డివైఎఫ్ఐ నాయకులు నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు చింతల శ్రీనివాస్, రాంబాబు ఎస్‌కె.పేరు ఝాన్సీ సాం బిరెడ్డి బాబూరావు, రాంబాబు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

విజయవాడ రాజీవ్ నగర్ సుందరయ్య నగర్ మార్పు కోసం సిపిఎం పాదయాత్రలో ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించిన సిపిఎం నాయకులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క పరిశ్రమ ఉద్యోగాలిచ్చే సంస్థలు గానీ ఏర్పాటు చేయలేదని నిరుద్యోగం విపరీతంగా పెరిగిందని అన్నారు. నగరంలో కొద్దో గొప్పో ఉపాధి కల్పిస్తున్న డైరీ రంగాన్ని అమూల్ సంస్థకు అమ్మేసి దెబ్బతీయాలని జగన్ ప్రభుత్వం కుట్ర పన్నింది రైల్వే రంగాన్ని ప్రైవేటు పరం చేసి ఉద్యోగులను తీసేస్తున్నారు. నగరంలో మంచినీళ్ల కోసం ఎదురుచూస్తున్న మహిళలు కార్పొరేషన్‌లో చిన్న చిన్న ఉద్యోగాలను కూడా లక్షల రూపాయలకు అధికార ప్రజాప్రతినిధులు అమ్ముకుంటుంటే ఇక పేదవాడికి ఉద్యోగం ఎలా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి రమణారావు కె.దుర్గారావు, ఏ.కమల ఝాన్సీ జములమ్మ నగర నాయకులు చింతల శ్రీనివాస్ ఎస్ కె పీరు, ఎన్ నాగేశ్వరరావు సూరిబాబుయంబాబురావువై సుబ్బారావు రామాంజనేయులు దుర్గావల్లి చిన్ని నాగరాజు, స్థానిక నాయకులు సాంబిరెడ్డి, సుందర రామరాజు, అప్పన్నరూబెన్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఆర్‌పై అవగాహన అవసరం : డాక్టర్ శ్రీమన్నారాయణ

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీమన్నారాయణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఆకస్మిక హృద్రోగులకు సిపిఆర్ చేయడంతో 60 నుండి 80 శాతం మందికి తిరిగి గుండె కొట్టుకునేలా చేయవచ్చని, సిపిఆర్ గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ప్రముఖగుండె వ్యాధుల స్పెషలిస్టు డాక్టర్ జె.శ్రీమన్నారాయణ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో శనివారం డాక్టర్ సమరం అధ్యక్షతన 'ఆకస్మిక హృద్రోగ మరణాలు' అనే అంశంపై ఆరోగ్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఈ దేశం, ఆదేశం అనే తేడా లేకుండా, అన్ని దేశాల్లోనూ ఆకస్మిక హృద్రోగ మరణాలున్నాయన్నారు. అమెరికన్ కార్డియాక్ అసోసియేషన్ లెక్కల ప్రకారం ఆదేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరికి గుండె సంబంధమైన సమస్య ఉందని, వారిలో ప్రతి 38 సెకన్లకు ఒక వ్యక్తి గుండెపోటుతో మరణిస్తున్నారని అన్నారు. జీవనశైలి వ్యాధులు కూడా తెలిసో తెలియకుండానో ఆకస్మిక హృద్రోగ మరణాలకి కారణాలన్నారు. ఆకస్మిక హృద్రోగ మరణాల నుండి వ్యక్తులను రక్షించడానికి సిపిఆర్ ప్రక్రియ అద్భుతంగా తోడ్పడుతుందన్నారు. ఆకస్మిక హృద్రోగ మరణాలని నివారించడానికి ప్రతి ఒక్కరికీ సిపిఆర్ టెక్నిక్ తెలియాలన్నారు. ఈ కార్యక్రమాంలో డాక్టర్ మారు, వందన సమర్పణ చేయగా సభికులు పలు ప్రశ్నలను అడిగి సందేశాలను నివృత్తి చేసుకున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.